క్లుప్తంగా

ముస్లింలంతా సీఎం జగన్ వైపే



ఎన్నికల ప్రచారంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మెహర్ అన్సారీ, ముస్లింలు

తణుకు అర్బన్: ముస్లింలంతా వైఎస్సార్ సీపీకి అండగా నిలవనున్నారని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మెహర్ అన్సారీ అన్నారు. ఆదివారం తణుకు 1, 2, 3 వార్డులోని ముస్లింల ఇళ్లకు వెళ్లి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం వర్గాలకు ఎంతో మంచి చేస్తున్నారని ఆయన బలపరచిన తణుకు అసెంబ్లీ అభ్యర్థి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావును, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ బాజీ, షేక్ సలీం, షేక్ అబ్దుల్ ఖాదర్ జిలానీ, షేక్ ఫహీమా, అన్సారీ, అన్వర్, మక్బూల్, వార్డు నాయకులు ఏసుబాబు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో విశాల్ ఎన్నికల ప్రచారం

పెంటపాడు: మండలంలోని ఆదివారం రాత్రి యువనేత కొట్టు విశాల్ పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముదునూరు, ఆకుతీగపాడు, కె. పెంటపాడు, గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు లబ్ధిని వివరించారు. ఎమ్మెల్యేగా కొట్టు సత్యనారాయణకు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్, సర్పంచ్‌లు గొర్రెల కోటేశ్వరరావు, భావన ధాన్యలక్ష్మి, దాసం వెంకటేశ్వర్లు, వైఎస్ ఎంపీపీ కొణతాల వెంకట్రావు, పార్టీ నాయకులు గుండుమోగుల సాంబయ్య, గోకా వెంకటేశ్వరరావు, బొమ్మినాయుడు, మిరియాల శేషు, ఆకుల ధనశేఖర్, నిమ్మల పెదకాపు, ముదునూరు సొసైటీ అధ్యక్షులు బూరాడ శ్రీను పాల్గొన్నారు.

దివ్యాంగులు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి

తాడేపల్లిగూడెం (టీఓసీ): సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్క దివ్యాంగుడు తమ విలువైన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తాడేపల్లిగూడెం దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ఓటుకు ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా, బలాన్ని చూపిద్దామని దివ్యాంగులకు పిలుపునిచ్చారు.

చర్చిల అభివృద్ధికి సహకరిస్తా



ఈడూరు చర్చిలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



గోటేరులో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మంత్రి కారుమూరి

ప్రార్థనా మందిరాలను సందర్శించిన మంత్రి కారుమూరి

అత్తిలి: ఎన్నికల అనంతరం క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చెప్పారు. ఆదివారం అత్తిలి మండలం మంచిలి, కంచుమర్రు, ఈడూరు, స్కిన్నెరపురం, కొమ్మర, ఈడూరు గ్రామాల్లో గల ప్రార్థనా మందిరాలను మంత్రి కారుమూరి సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాస్టర్లకు ప్రతి నెలా రూ. 5 వేలు గౌరవ వేతనం అందజేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో చర్చిల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలను అందజేస్తానన్నారు. మీకు మంచి చేసిన వాళ్లను గుర్తుంచుకుని మీవంతు సహాయ సహకారాన్ని ఇవ్వాలని కోరారు. క్రైస్తవ సంఘాల అభ్యున్నతికి వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, ఎంపీపీ సుంకర నాగేశ్వరరావు, సర్పంచ్ మంతెన రామలింగరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు పెన్మెత్స వెంకటపతిరాజు, తేలి సుందరరావు, సబ్బితి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మంచి చేసిన నాయకులకు అండగా నిలవాలి

తణుకు టౌన్: రాష్ట్రంలో పేదలందరికీ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరో సారి గెలిపించాలని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కోరారు. ఆదివారం తణుకు రూరల్ మండలం వేల్పూరు గ్రామంలోని వివిధ చర్చిల్లో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. వేల్పూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, ఎంపీటీసీ సభ్యురాలు చంద్రు శ్యామల, రెడ్డి సత్తిరావు, సొసైటీ డైరెక్టర్ కనక మహాలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైస్తవులకు వైఎస్సార్ సీపీ అండగా ఉంటుంది

ఇరగవరం: క్రైస్తవులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. ఆదివారం ఇరగవరం మండలంలోని గోటేరు, రాపాక, ఏలేటిపాడు, పేకేరు, గ్రామంలోని చర్చిలో క్రైస్తవ ఆరాధనల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కారుమూరి అల్లుడు దిలీప్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు వెలగల సాయిబాబా రెడ్డి, సత్తి సత్తిబాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొట్ల సురేష్, ఆయా గ్రామాల్లోని పాస్టర్లు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యానుకి ఓటేస్తేనే మళ్లీ పథకాలు

గ్రామాల్లో అభ్యర్థులకు మద్దతుగా ప్రచారాలు

తణుకు టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఆదివారం వేల్పూరు గ్రామంలో ఇంటింటి తిరిగి ప్రచారం చేశారు. తణుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు నున్న దుర్గా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, వైస్ ఎంపీపీ ఐశెట్టి శేషుకుమారి, ఎంపీటీసీ సభ్యులు చంద్రు శ్యామల, తాడిపర్తి సుజాత, కోఆప్షన్ సభ్యుడు కే జస్పాల్, ఏఎంసీ డైరెక్టర్ బండి పార్వతి, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే తేతలి కూడా గ్రామ కమిటీ అధ్యక్షుడు కోట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు సరెళ్ల వీరతాత, సొసైటీ అధ్యక్షుడు పీ సతీష్ రాజు, కోట స్వామీజీ, దారం శ్రీను, భూపతిరాజు రామకృష్ణంరాజు, వలవల కిషోర్, భీమచంద్రరావు, దాసరి అనంద్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని కాంక్షించే కొట్టును గెలిపించండి

తాడేపల్లిగూడెం అర్బన్ : ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని కొట్టు తనయుడు బాల రాజేష్, కుమార్తె కాంచనలు తెలిపారు. ఆదివారం కాంచన్ 14వ వార్డులోను, కొట్టు బాలరాజేష్ 32వార్డులోను ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా నిలిచిన కొట్టు సత్యనారాయణను ఆశీర్వదించాలని కోరారు. వెంట గొర్రెల లక్ష్మీ నర్సమ్మ, గొర్రెల శ్రీనివాస్, వట్టి బుజ్జి, గురజాడ బ్రహ్మాజి తదితరులు పాల్గొన్నారు.



32వవార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న కొట్టు బాలరాజేష్



తణుకు మండలం తేతలిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

అవ్వాతాతలపై చంద్రబాబు పగబట్టాడు

తాడేపల్లిగూడెం (టీఓసీ): అవ్వాతాతలపై చంద్రబాబు పగబట్టి వారి పట్ల యముడిలా ప్రవర్తిస్తున్నాడని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు విమర్శించారు. ఈ సందర్భంగా మంగరాజు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి చంద్రబాబు దుష్టగ్రహంలా దాపురించాడని, పేదలు, వృద్ధులు సుఖంగా ఉంటే చూడలేకపోతున్నాడని విమర్శించారు. గత ఐదేళ్లుగా వలంటీర్ వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంటి గుమ్మంలోకే ఇచ్చిన పింఛన్ పంపిణీ విధానాన్ని చంద్రబాబు జీర్ణించుకోలేకపోయాడని, పరిపాలన ఎన్నికల అధికారి చేతుల్లోకి వెళ్లిన వెంటనే తన కుట్ర రాజకీయాన్ని బయటకుతీశాడని దుయ్యబట్టారు. అవ్వాతాతలపై చంద్రబాబు చేస్తున్న కుట్ర రాజకీయాలను ప్రజలంతా గమనిస్తున్నారని, ఇంతకింత అనుభవించే రోజు తొందరలోనే ఉందని గుర్తుచేశారు. ఈ సమావేశంలో నాయకులు వీరవల్లి సునీల్, గెడ్డం అచ్చిబాబు, సుంకర ఎలీషా పాల్గొన్నారు.

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి కారుమూరి



తణుకులో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి కారుమూరి

తణుకు: త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి, హిందూ జ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు క్యాలెండర్‌ను ఆదివారం రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. తణుకులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ మేరకు క్యాలెండర్‌ను ఆవిష్కరించి అభినందించారు. కార్యక్రమంలో సమితి తణుకు, భీమవరం సభ్యులు ఉదయ్‌కుమార్, జి.నాగేశ్వరరావు, లోకేష్, వాసుదేవరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



తణుకులో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆటో డ్రైవర్లు

తణుకు అర్బన్: స్వయం ఉపాధితో జీవనోపాధి మాకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారంటూ తణుకులో ఆటో డ్రైవర్లు సంతోషం వ్యక్తం చేశారు. టీడీపీ తమ మ్యానిఫెస్టోలో మహిళలకు ఉచిత బస్సు ప్రవేశపెట్టిన వెంటనే ఆటో డ్రైవర్స్ యూనియన్‌ల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టడమే కాకుండా తమ పొట్టకొట్టే ఉచిత బస్సు పథకం వైఎస్సార్ సీపీ మ్యానిఫెస్టోలో పెట్టవద్దంటూ జగనన్నను వేడుకున్నామన్నారు. మా బాధ అర్థం చేసుకున్న జగనన్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని పరిగణలోకి తీసుకోలేదని మా జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామంటూ తణుకులో ఆటోడ్రైవర్లు సీఎం జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తణుకు సజ్జాపురంలో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారతమాత ఆటో యూనియన్ కార్యదర్శి కంచుమర్తి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ మాగోడు విన్న జగనన్నకు ఆటోడ్రైవర్స్ కుటుంబాలన్నీ అండగా నిలబడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బొదిరెడ్డి శ్రీనివాస్, నాగిరెడ్డి శ్రీనివాస్, గొల్ల బెనర్జి, కె.కుమార్, అత్తిలి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రం సుభిక్షం



జగన్నాథపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్

తాడేపల్లిగూడెం రూరల్: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని జగన్నాథపురం గ్రామంలో కొట్టు సత్యనారాయణను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. కుటుంబంలో లబ్ధి చేకూరితేనే ఓటేయాలని సీఎం జగన్ కోరుతున్నారని, ఈ విషయాన్ని గుర్తించి లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ ఆయనకు బాసటగా నిలవాలన్నారు. అడ్డాల గోపీకృష్ణ, కరిపోతు పుల్లారావు, ముప్పిడి లక్ష్మణరావు, తులా మస్తాన్, పొనుకుమాటి కృష్ణ, కొయ్యే చినవెంకట్రావు, మరపట్ల గోతియ్య, ముప్పిడి మధు, ముప్పిడి రాంబాబు పాల్గొన్నారు. మాధవరం గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు జద్దు హరిబాబు, దండగర్రలో ములగాల గంగారావు, యాతం సత్యనారాయణ, గట్టి సత్యనారాయణ, సత్తి వెంకటేశ్వరరావు, ములగాల శ్రీనివాస్, సత్తి అన్నవరం, సత్తి శివ తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ప్రశాంతంగా నీట్ పరీక్షలు



తేతలి ఏఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద నీట్ పరీక్షకు హాజరైన విద్యార్థులు

తణుకు టౌన్: దేశ వ్యాప్తంగా చేపట్టిన నీట్ పరీక్షలు ఆదివారం తణుకు పట్టణంలోని ప్రశాంతంగా జరిగాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్షల నిర్వహణకు తణుకు పట్టణంలోని ఎస్‌వీఎం పాలిటెక్నిక్ కళాశాల, తేతలిలోని ఎఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో విద్యార్థినీ, విద్యార్థులు నీట్ ప్రవేశ పరీక్షలు రాశారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.